ప్రజాశక్తి

ఆదివారం 2 ఏప్రిల్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఇటు హెచ్చరికలు...అటు అభినందనలు

కృష్ణాజిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పర్యటన

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, మొవ్వ

కృష్ణాజిల్లాలో శనివారం ప్రభుత్వ పాఠశాలలు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పర్యటించారు. రెండు పాఠశాలలను పరిశీలించారు. ఒకచోట ఉపాధ్యాయులకు హెచ్చరికలు పంపగా, మరోచోట వారిని అభినందనలతో ముంచెత్తారు. పామర్రు మండలం జమీగొల్వేపల్లి, మండల కేంద్రమైన మొవ్వలోని శ్రీ మండవ కనకయ్య జడ్పీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. జమీగొల్వేపల్లి పాఠశాలలో నోట్‌బుక్‌లు, వర్క్‌బుక్‌లలో లోపాలను ఉపాధ్యాయులు సరిదిద్దకపోవడాన్ని గుర్తించారు. సంబంధిత ఉపాధ్యాయులకు లోపాలను ఎత్తిచూపారు. లక్షలు లక్షలు జీతాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు అంత:కరణశుద్ధిగా బోధన సాగించాలన్నారు. పాఠశాలల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని, దీంతో విద్యాప్రమాణాలు క్షీణిస్తున్నాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. కొందరు ఉపాధ్యాయుల అలసత్వం వలన విద్యారంగ సంస్కరణలు ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. పాఠ్యాంశాల బోధనలో అలసత్వం ప్రదర్శించే ఉపాధ్యాయులను ఉపేక్షించవద్దని రాష్ట్ర విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. రాజకీయ ఒత్తిడులకు భయపడకుండా బోధన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన రూ.13 లక్షల నాడు-నేడు నిధులతో జమీగొల్వేపల్లి జడ్పీ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రాధాన్యతా క్రమంలో పనులను చేపట్టలేదని, విద్యార్థుల మరుగుదొడ్లుకు ప్రాధాన్యత ఇవ్వకుండా వంట షెడ్ నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సరైందని ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు.

విద్యార్థులతో విద్యాశాఖ కమిషనర్ మమేకం

విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ బృందం వస్తున్న సమాచారం తెలుసుకున్న మొవ్వ పాఠశాల ఉపాధ్యాయ కుటుంబం ఎంతో టెన్షన్ నడుమ గడిపింది. అటు విద్యార్థులతో, ఇటు ఉపాధ్యాయులతో మమేకమై గడపడంతో వారంతా ఊపిరి

మొవ్వ పాఠశాల పరిశీలనలో ప్రవీణ్ ప్రకాష్

పీల్చుకొన్నారు. సుమారు గంటసేపు ఆ పాఠశాలలో గడిపారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద కోసం సరఫరా చేస్తున్న కోడిగుడ్లను పరిశీలించారు. జగనన్న విద్యా కానుక ద్వారా పిల్లలకు అందుతున్న యూనిఫారం, బుస్తకాలు, బ్యాగులు, బూట్లు తదితర అంశాలను క్షుణంగా పరిశీలించారు. అలాగే నాలుగో తరగతి విద్యార్థులకు తాత్కాలికంగా ఉపాధ్యాయునిగా మారి పలు ప్రశ్నలు వేశారు. సిలబస్‌కు సంబంధించిన అంశాలను పరిశీలించారు. పాఠశాలలో పనిచేసే ఆయాతో కూడా మాట్లాడారు. వారికి పంపిణీ చేస్తున్న జీతాలపై ఆరా తీశారు. లెక్కల ప్రయోగశాలను పరిశీలించి గైడ్ టీచర్ (లెక్కల టీచర్)మేక రాణిని, అంశాలు తయారు చేస్తున్న విద్యార్థులను అభినందించారు. విజిటింగ్ బుక్‌లో ప్రశంసిస్తూ సంతకాలు చేశారు. పిల్లలందరినీ ప్రశ్నలు వేసి పరీక్షించిన ఆయన పిల్లలతో ఆనందోత్సాహాల మధ్య గడిపి ఫోటోలు దిగారు. పాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటశ్రీధర్ ద్వారా తెలుసుకొని ఉపాధ్యాయులను పరిచయం చేసుకున్నారు. ఏసమస్యలనైనా తనకు తెలియజేయాలనుకుంటే వాట్సాప్ నెంబర్ 9013133636కు సమాచారం పంపొచ్చని సూచించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆయనను జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత్ సింగ్, కాకినాడ ప్రాంతీయ విద్యాశాఖ అధికారి నాగమణి, డివిఈవో బివిఎస్ఆర్ ప్రసాద్, డిఇఒ తాహెరా సుల్తానా, డివైఇఒ యు.వి.సుబ్బారావు, తహశీల్దారు సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, ఈఓ పిఆర్‌డి వీర్ల సీతారామరాజు, ఎంఇఒ నారాయణ పాలెం, శివ శంకరరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు పాల్గొన్నారు.

రేపు 'పెరుగుతున్న మోడీ నియంతృత్వం - ప్రజాస్వామ్యానికి ప్రమాదం'పై సభ

హాజరుకానున్న పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ : 'పెరుగుతున్న మోడీ నియంతృత్వం - ప్రజాస్వామ్యానికి ప్రమాదం' అన్న అంశంపై ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 గంటలకు సభ జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో జరిగే ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు ప్రసంగిస్తారని తెలిపారు. సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజా ఉద్యమం ఉధృతం

ధర్నాలో విశాఖ ఉక్కు పరిరణక్ష వేదిక నాయకుల పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పోస్కో కంపెనీకి, అదానీకి కట్టబెట్టే యోచన నుంచి కేంద్ర ప్రభుత్వం విరమించుకోనట్లయితే రాజకీయాలకతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పలు కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణను నిరసిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక ఆధ్వర్యాన శనివారం లెనిన్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. జరిగింది. విశాఖ ఉక్కు ప్యాక్టరీని ప్రయివేటీకరణ చేయవద్దని, ఆంధ్రుల హక్కు...విశాఖ ఉక్కు, మోడీ డౌన్ డౌన్ అంటూ నాయకులు, కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంబంధంలేని వ్యక్తిగత విషయాలపై అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు వివాదాలు చేసుకుంటూ...మోడీకి భజన చేసే కార్యక్రమానికి ఈ పార్టీలు దిగజారాయని విమర్శించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో ప్రాధాన్యత కలిగిన విశాఖ స్టీల్ ప్యాక్టరీ పరిరక్షణకు రాష్ట్రంలో ఆందోళన చేస్తున్న కార్మికవర్గానికి, ప్రజలకు అధికార వైసిపి, టిడిపిలు అండగా నిలవాలని అన్నారు. ఇప్పటికయినా రాజకీయపక్షాలు మోడీ విధానాల పట్ల కళ్ళు తెరవాలని కోరారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీతో పాటు దేశ సంపదను ఆదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకోవడానికి మోడీకి అధికారం ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం రంగం బతికుంటేనే ప్రభుత్వాలు నిలబడతాయని, దీనికి విరుద్ధంగా ప్రభుత్వా రంగాన్ని విక్రయిస్తే మోడీ ప్రభుత్వం పతనం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాధ్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కె సుబ్బరావమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎంవి.సుధాకర్, నాయకులు వై.సుబ్బారావు, ఎం బాబూరావు, ఐఎఫ్‌టియు నాయకులు పోలారి, రామకృష్ణ, ఎఐటియుసి నాయకులు ఎం.సాంబయ్య పాల్గొన్నారు.

క్రెడాయ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 2023-25 సంవత్సరాలకుగాను ఏకగ్రీవంగా ఎన్నికైన క్రెడాయ్ విజయవాడ చాప్టర్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం విజయవాడ నోవోటల్ హోటల్‌లో జరిగింది. కమిటీ అధ్యక్షులుగా డి. రాంబాబు, ఉపాధ్యక్షులుగా సి.సతీష్‌బాబు , కె.శాంతారాం ప్రసాద్, కె.రఘురామ్, ప్రధాన కార్యదర్శిగా వి.శ్రీధర్, ట్రెజరర్‌గా టి.వంశీకష్ణ , కార్యదర్శులుగా జి.సత్య సాయిరామ్, బి.కేశవ చంద్ర (చందు), బి. పవన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎస్.మహేంద్రదేవ్, వి.శ్రీనివాస్, ఎం.సుధాకర్, ఎస్.కె.షముద్దిన్ రజా, టి. నాగభూషణం, టి.రాహుల్ , ఎ.వరుణ్ కుమార్ రెడ్డి , ఆర్.సుధాకర్ , టి.ప్రభు శశాంక్, వై.రవితేజ ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమానికి ఎస్‌బిఐ డిజిఎమ్ కె.రంగరాజన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నిర్మాణ రంగంలో క్రెడాయ్ సభ్యులు కొత్తవరవడిని సష్టిస్తున్నారని అన్నారు. నాణ్యత ప్రమాణాలు, పటిష్టమైన నిర్మాణాలతో గహ సముదాయాలను నిర్మిస్తూ వినియోగదారులకు సరసమైన ధరలకు నిర్మాణాలను అందించడంలో క్రెడాయ్ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను

నిర్వహిస్తోందని కొనియాడారు. అనంతరం గత కమిటీ సభ్యులను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈకార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఎపిసిఐఐ చైర్మన్ డాక్టర్ ఎం.లక్ష్మీ ప్రసాద్, ఎపి క్రెడాయ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, ఎపి క్రెడాయ్ అధ్యక్షులు వివి.రమణారావు, కె.రమేష్ అంకినీడు, కె.రాజేంద్ర, టి.హనుమంతరావు, క్రెడాయ్ సభ్యులు కొత్త కమిటీని అభినందించారు.

14 నుండి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృత ప్రచారం

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సిపిఐ ఇన్చార్జి కార్యదర్శి తాతయ్య వెల్లడి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్పొరేట్ ఆర్థిక విధానాలను నిరసిస్తూ ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహించనున్నట్లు సిపిఎం కష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సిపిఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి తాడిపర్తి తాతయ్య తెలిపారు. శనివారం మచిలీపట్నంలని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కష్ణాజిల్లాలోని 25 మండలాలు, అన్ని గ్రామాల్లో సభలు, సమావేశాలు, కరపత్రాలు పంపిణీ ద్వారా ఉధృత ప్రచారం నిర్వహించన్నుట్లు తెలిపారు. జిఎస్‌టిని తెచ్చి పన్నులు పెంచి, నిత్యావసర సరుకుల ధరలకు కారణమయ్యారని విమర్శించారు. కేంద్రం విధానాలకు నిరసనగా ఈనెల 14న మచిలీపట్నం లక్ష్మీ టాకీస్ సెంటర్‌లోని బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మురాల రాజేష్, సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాదు, సిపిఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ వేళలు

వారం		వేళలు
ఆదివారం	ఇఫ్తార్	6.39
సోమవారం	సహరి	4.53

చెరువులో స్నానానికి వెళ్లి బాలుడి మృతి

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : వాంబే కాలనీలో హెచ్. బ్లాక్ సమీపంలోనీ చెరువు వద్ద స్నానానికి నలుగురు బాలురులు వెళ్లగా వారిలో ఒకరు ఊపిరాడక మతి చెందాడు. దీంతో వాంబే కాలనీ విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాలలోకి వెళితే వాంబే కాలనీ ప్రాంతానికి చెందిన ఉప్పతల శ్రీను, రుక్మిణిల కుమార్తె తిరుపతమ్మ, కుమారుడు దుర్గాప్రసాద్ (8)మూడో తరగతి చదువుతున్నాడు. దుర్గాప్రసాద్ శనివారం తన తోటి స్నేహితులతో కలసి చెరువులో స్నానానికనీ వెళ్లారు. స్నానానికి వెళ్లిన నలుగురు బాలురులు నీటిలో ఊపిరాడక మునిగిపోతుండగా, అది గమనించిన స్థానికులు వారిని కాపాడే ప్రయత్నాలు చేశారు. ఐతే ముగ్గురిని కాపాడగా, దుర్గాప్రసాద్ కొన ఊపిరితో ఉండగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మతి చెందాడు.

మిన్నంటిని రోదనలు : ఇంటికి ఒక్కగానొక్క కొడుకు కావడంతో దుర్గా ప్రసాద్ను తల్లిదండ్రులు ఎంతో అల్లారుముద్దుగా పెంచుకొంటున్నారు.తండ్రి చెవుడు, మూగ వైకల్యం కలిగి ఉన్నాడు. కుమారుడు చనిపోయాడన్న విషయం తెల్సుకొన్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటిన్నాయి. నున్న సబ్ ఇన్స్పెక్టర్ సేనాపతి శ్రీనివాసరావు సంఘటన స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ కమిషనర్‌కు బార్ అసోసియేషన్ సభ్యుల సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటాను నూతనంగా ఎన్నికయిన బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం సిపి చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ది బెజావాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.బి.సుందర్ , ఉపాధ్యక్షుడు పుప్పాలా శ్రీనివాస్ , జనరల్ సెక్రటరీ జన్ను శ్రీధర్ , జాయింట్ సెక్రటరీ నరహరిశెట్టి జ్యోతి , లైబ్రేరియన్ ఆకుల పాండురంగ విటల్ , కోశాధికారి బత్తుల వెంకటేశ్వర్లు , లేడీస్ సెక్రటరీ పెనుమాల జయలక్ష్మి , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పగడాల ఆంజనేయులు , ఇతర న్యాయవాదులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా ఎన్నికయిన బార్ అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అభినందించారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఈ నెల మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలకు రెడ్డిగూడెం మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖాధికారి పి. రఘురాం తెలిపారు. పరీక్ష కేంద్రాల తనిఖీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 160 మంది, రంగాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలయంలో 150 మంది, కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 150 మంది మొత్తం 460 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. వీరిలో బాలురు 241 మంది బాలికలు 219 మంది అని ఆయన తెలిపారు. **ప్రజాశక్తి-వీరులపాడు :** మండలంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల నిర్వహణలో ఎటువంటి ఆటంకాలు కలపకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని మండల విద్యాశాఖ అధికారి చిట్టిబాబు తెలిపారు. 135 మంది విద్యార్థులు జయంతి జిల్లా పరిషత్ పాఠశాలలో, 130 మంది విద్యార్థులు అల్లూరు జిల్లా పరిషత్ పాఠశాలకు, 261 మంది విద్యార్థులను పరీక్షలు రాసేందుకు హాల్ టికెట్లు మంజూరు చేసామని తెలిపారు, విద్యార్థులు పరిషత్ సమయానికి ముందుగా చేరుకోవాలన్నారు.

గ్రామ వైసిపి అధ్యక్షుడి నియామకం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్నబట్ల సతీష్ శర్మని షేర్ మహమ్మద్ పేట గ్రామ పార్టీ అధ్యక్షులుగా శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నియమించారు. ఈ సంద్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ అభివద్ధిని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలని, గ్రామంలో పార్టీ బలోపేతానికి కషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేర్ మహమ్మద్ పేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ

తిరువూరులో...

పెనుగంచిప్రోలులో...

ప్రజాశక్తి-తిరువూరు : కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుచరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల ఐదవ తేదీన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తిరువూరులో సిఐటియు, రైతుసంఘాల నాయకులు, కార్యక ర్తలు శనివారం బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ప్యాక్టరీ సెంటర్ నుండి జైబావి, చీరాల సెంటర్ల మీదగా మెయిన్ రోడ్డు బోసుబొమ్మ ఆటోస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్వీ.భ ద్రం, బి.వెంకటేశ్వరరావు, మరకాల రా ము, రైతు సంఘం నాయకులు ఎం.ప్ర భాకరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు కూరపాటి వెంక టరత్నం, మరకాల ప్రకాశరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు :** ఏప్రిల్ 5న ఢిల్లీలో జరుగు కార్మిక కర్షక మహాసభను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో రైతు సంఘం, కౌలు రైతు సంఘ, సీఐటీయూ ,ప్రజా సంఘాల నాయకులు చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దారా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల, రైతుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని, రైతుల సంక్షేమానికి తూట్లు పొడిచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధన కోటేశ్వరరావు, యర్రబ్రోలు రామారావు, కౌలు రైతు సంఘం నాయకులు వల్లభదాసు గురవయ్య, ఉప్పుతోళ్ల కష్ణ, గుంజి తిరుపతిరావు, కొట్టె అప్పారావు, బండి తిరుపతిరావు, దిడ్డి శ్రీహరి, మన్నెం కష్ణ, మర్రి కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు వలరాజుకు ఘన నివాళి

ప్రజాశక్తి-తిరువూరు : సిపిఎం తిరువూరు మండల కమిటీ సీనియర్ సభ్యులు, సూరవరం గ్రామ శాఖ కార్యదర్శి నీలపాల వలరాజుకు పార్టీ నాయకులు, శ్రేణులు, కుటుంబ సభ్యులు, బంధువులు ఘనమైన నివా ళ్లు అర్పించారు. మండల, గ్రామ సమ స్యలపై నిత్యం పోరాటం చేసే వలరాజు జ్ఞాపకానికి గుర్తుగా గ్రామస్తులు సైతం కదిలోచ్చి నిర్మించిన సిపిఎం స్థూపాన్ని అపార్టీ జిల్లా సీనియర్ నాయకులు గుళ్ళపల్లి వెంకటరత్నం శనివారం ఆవి ష్కరించి పార్టీ పతాకాన్ని ఎగురవేశా రు. ఈసందర్భంగా నాయకులు రాచ బట్టి నరసింహారావు అధ్యక్షతన నిర్వ హించిన సంతాప సభలో పలు వురు నాయకులు మాట్లాడుతూ వలరాజు పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కషి చేశారని కొనియాడారు. ఆయన మతి ప్రజా ఉద్యమాలకు, పార్టీకి తీరనిలోటన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు స్థానికొమ్ము నా గేశ్వరరెడ్డి, మండల కార్యదర్శి సాంబా రు వెంకటేశ్వర్లు, నాయకులు మరస కట్ల ప్రభాకరరావు, ఎస్వీ భద్రం, చెరుకు వీరారెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, జాన పాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపి, బలగాని వెంకటేశ్వరరావు, న్యాయవా ది వాకదాని లక్ష్మీనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు మండలంలోని గానుగపా డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు గ్రామానికిచెందిన వేమిరెడ్డి శ్రీనివాసరె డ్డి వితరణతో శనివారం పరీక్షా సామగ్రిని అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 47వ డివిజన్ కె.ఎల్ రావు నగర్‌లో సుమారు ఒక కోటి ఒక లక్ష యాభై వేల రూపాయల నిధులతో అన్ని రకాల వసతులతో మెరుగైన వైద్యం అందే విధంగా నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను శనివారం విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నవరత్నాల వైస్ చైర్మన్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సిసి కాల్వల నిర్మాణాలకు అంచనాలు తయారు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : ఆర్‌సిసి కాలువల నిర్మాణాలకు అంచనాలు తయారు చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. న్యూ రాజరాజేశ్వరీ పేట ప్రాంతములో రైల్వే లైను వెంబడి వన్ టౌన్ నుండి వచ్చు మురుగు నీటి ప్రవాహమునకు రైల్వే డిపార్ట్మెంట్ వారు మూడవ ట్రాక్ నిర్మాణ పనులలో భాగముగా అడ్డుకట్ట వేసిందున వన్ టౌన్, పాత రాజరాజేశ్వరిపేట ముంపునకు గురౌతున్న నేపధ్యంలో న్యూ రాజరాజశ్వరి పేట రైల్వే గేటు నుండి సుబ్బరాజునగర్ వరకు కమిషనరు పర్యటించి అడ్డుకట్టలు వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రధాన డ్రైయిను ప్రవాహమునకు ఆటంకముగా ఉన్నా ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. రైల్వే డిపార్ట్మెంట్ వారితో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు ప్రవాహమునకు ఆటంకము లేకుండా చేయాలన్నారు.

బిసి వసతి గృహ నిర్వహణపై ఉన్నతాధికారులకు నివేదిక

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో గల బిసి వసతి గహనిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటాన్ని ఉన్నతాధికారులకు రిపోర్టు చేసినట్లు మండల పరిషత్ అభివద్ధి అధికారి పి శంకరరావు తెలిపారు. మార్చి నెల 31 వ తేదీ మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో బిసి వసతి గృహంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల గురించి సమాచారం అందడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శి వి. రవి కుమార్ తో కలిసి వసతి గహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గహంలో మద్యం సేవిస్తూ ఉన్న వ్యక్తులు పరారయ్యారనీ, వసతి గహ పై హాలు లో మద్యం బాటిళ్లు, సిగరెట్లు, అగ్గిపుల్లలు, పాన్ పరాగ్ లు, బిర్యాని ప్యాకెట్లు ఉండటం గమనించి చుట్టుపక్కల వారిని, విద్యార్థులను విచారించగా ప్రతిరోజూ ఈ కార్యక్రమం జరుగుతుందని, వార్డెన్ పర్యవేక్షణ లేదనీ తెలిపారు. అలాగే ఈ వసతి గహంలో ఎవరూ అందుబాటులో లేకపోవడంతో విషయం తెలుసుకున్న స్థానికంగా ఉంటున్న సిబ్బంది వెంటనే రావడంతో అధికారులు ఆమెను ప్రశ్నించారు. ఈ విషయాన్ని పై అధికారులకు పంపుతామని ఎండిఓ పి శంకరరావు తెలిపారు.

దావుద్ షా దర్గా కమిటీ చైర్మన్‌గా షేక్ ఖాజా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎన్టీఆర్ జిల్లా వక్స్ బోర్డు నుండి దావుద్ షా దర్గా కమిటీ చైర్మన్‌గా షేక్ ఖాజా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఉదయభాను స్వగహంలో ముస్లిం నాయకులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియామక పత్రాన్ని ఉదయభాను ఆయనకు అందజేశారు. ఈ కమిటీకి వైస్ ప్రెసిడెంట్ గా ఇదిర్స్, సెక్రటరీగా షేక్ ఖాసిం, ట్రెజరీగా షేక్ మతిన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అజీజ్ నియమితులైన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రన్ హుస్సేన్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికే 'ఆసరా' : సామినేని

జగ్గయ్యపేటలో...

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మహిళలను ఆర్థికంగా అభివద్ధి చేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆసరా పథకాన్ని అమలు చేశారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. శనివారం మండలంలోని చిల్లకల్లు ఎండిఓ కార్యాలయం నందు జగ్గయ్యపేట మండల వ్యాప్తంగా జరిగిన వైయస్సార్ ఆసరా పథకం ద్వారా మూడవ విడత ద్వారా మంజూరైన ఋణ మాఫీ చెక్కును ఉదయభాను అందజేసారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా వైయస్సార్ ఆసరా ద్వారా 48 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరితే దానిలో జగ్గయ్యపేట మండలంలోని 1623 పొదుపు సంఘాలకుగాను 16,230 మంది అక్క చెల్లెమ్మలకు 13 కోట్ల 77 లక్షల రూపాయలను వైయస్సార్ ఆసరా ద్వారా వారికి అందజేశామన్నారు. అదేవిధంగా శ్రీనిధి ఉన్నతి కింద 860 మంది సభ్యులకు 4 కోట్ల 30 లక్షల రూపాయలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంపతి విజిత, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** మహిళల సంక్షేమానికి సీఎం జగనన్న కృషిచేస్తున్నారని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. వైయస్ ఆర్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా 46వ డివిజన్ కెఎల్ రావు నగర్ వద్ద శనివారం 46,47, 50వ డివిజన్ల లోని స్వయం సహాయక సంఘాల లోని అక్కా చెల్లెమ్మలకు వైయస్ ఆర్ ఆసరా పథకం కింద మూడవ విడత రుసుము విడుదల చేశారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని 461 స్వయం సహాయక సంఘాల లోని 4610 మంది అక్కా చెల్లెమ్మలకు 3 కోట్ల 35 లక్షల 49వేల 4 వందల 51 రూపాయల విలువైన చెక్కు ను అందచేశారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నవరత్నాల వైస్ చైర్మన్ నారాయణ మూర్తి , గోదావరి గంగ , బంక విజయ , క్లస్టర్ ఇంచార్జు యశోధర, అతిక్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం :** కట్టలేరుపై వంతెన నిర్మాణం తానే చేస్తానని, తానే ప్రారంభిస్తానని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. శనివారం స్థానిక ఐకెపి కార్యాలయం వద్ద మూడవ దఫా ఆసరా సొమ్ము 13 కోట్ల ఏడు లక్షల రూపాయలు చెక్కు ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీలక్ష్మి, జడ్పిటిసి కె శామ్యూల్, ఎంపీటీసీలు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలతో కూడిన ఆహారం స్వీకరిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించగలరని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023ను పురస్కరించుకుని శనివారం ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా రమేష్ బాబు మాట్లాడుతూ యాంత్రిక జీవన విధానంతో ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని, చిరుధాన్యాలను ప్రతిరోజూ ఆహారంలో భాగంగా చేర్చుకుని తీసుకోవటం ద్వారా రోగాలు దరి చేరబోవన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లులు, గర్భవతులకు, చిన్నారులకు బలవర్థకమైన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, అలాంటి చెడు మార్గాలను విడిచిపెట్టి యువత ఆరోగ్యవంతులుగా జీవించాలంటే చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. అనంతరం చిరు ధాన్యాలతో తయారు చేసిన పలు వంటకాలను ఆయన రుచి చూశారు. కెవికె, మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీ మాదెం నాగరాజు, సర్పంచ్ దోనె రజని - దోనె వెంకటేశ్వరరావు, ఎస్ఐ కె.శ్రీనివాస్, కెవికె ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా. పి.శ్రీలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ మేరీ, కెవికె శాస్త్రవేత్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులపై దాడులు అమానుషం

ప్రజాశక్తి-అవనిగడ్డ

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ఆర్యవైశ్యులపై దాడులు రోజురోజుకు పెచ్చు మీ రీ పోతున్నాయని ఇకపై సహించేది లేదని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టిడిపి వాణిజ్య విభాగం నాయకుడు ఘంటసాల రామమోహనరావు హెచ్చరించారు. శనివారం టిడిపి కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం తెనాలి కౌన్సిల్ సమావేశంలో జరుగుతున్న తప్పులను ఎత్తి చూపిన ఆర్యవైశ్య నేత టిడిపి కౌన్సిలర్ యుగంధర్ పై వైసీపీ సభ్యులు దాడికి పాల్పడ్డారని న్యాయం చేయాలని కోరిన వారిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. శాంతియుతంగా తమ పని తాము చేసుకుపోయే ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని అక్కసుతో వైసిపి దాడులకు పాల్పడుతూ తమను భయభ్రాంతులకు గురిచేసి తమ వైపు తిప్పుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తా తో ప్రారంభమైన ఈ బెదిరింపులు పరంపర నూనె రామకృష్ణ దుకాణాలు కూల్చే వరకు వెళ్లి నేడు మరింతగా పెరిగి పోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జల్లూరి ప్రసాద్ టిడిపి వాణిజ్య విభాగం నేతలు సంబారి వెంకటేశ్వరరావు, గుగ్గిలం శ్యాం కుమార్, తిమ్మన సూర్యనారాయణ, కూరపాటి మోహన్ మురళి, చిట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

4న టెన్నికాయిట్ పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈనెల నాల్గో తేదీన గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో మండలి ప్రభావతి దేవి స్మారక ఓపెన్ టెన్నికాయిట్ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్ రామ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు సతీమణి కీర్తిశేషులు ప్రభావతి దేవి స్మారక టెన్నికాయిట్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నాలుగోతేదీ ఉదయం 10 గంటల లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అదేరోజు సాయంత్రం మూడు గంటల నుంచి పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5000, ద్వితీయ బహుమతిగా రూ.4000, తృతీయ బహుమతిగా రూ.3000, నాల్గో బహుమతిగా రూ.2000 పారితోషికంగా ఇస్తామని తెలిపారు. క్రీడా నైపుణ్యం చూపిన వారికి మెమెంటోలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు చరవాణి :9912584477,7207141415లో సంప్రదించాలని కోరారు.

నిరుపేద గర్భిణికి ఆర్థిక సాయం

గన్నవరం : గర్భిణీకి వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే వంశీ సొంత నిధులనుండి రూ.8000 ఆర్థిక సహాయంగా అందజేశారు. గన్నవరం మండలం బిబి గూడెం గ్రామానికి చెందిన చిట్టి పోతుల ఇందుజా కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వలన ఎమ్మెల్యే వంశీ మోహన్ దృష్టికి సమాచారాన్ని అందించగా ఆయన వెంటనే స్పందించి తమ పార్టీ కార్యాలయంలో శనివారం గన్నవరం వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు పడమట సురేష్ చేతుల మీదుగా ఆ మహిళకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపురం గ్రామ సర్పంచ్ దొక్కు వెంకన్నబాబు తెంపల్లి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కిరణ్ పాల్గొన్నారు.

మత పెద్దలకు నిధుల విడుదల పత్రాలు అందజేత

పెడన : పెడన పట్టణ శివారు గుడివాడ రోడ్డులోని షాదీ ఖానా, ఉర్దూ ఘర్‌లో అత్యాధునిక వసతులు కల్పన, మరమ్మతులకు విడుదలైన రూ.16 లక్షల నిధుల తాలూకా పత్రాలను ముస్లిం మత పెద్దలకు రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్ అందజేశారు. మంత్రి జోగి రమేష్, ఆయన తనయుడు జోగి రాజీవ్‌లను సంప్రదాయ సిద్ధమైన టోపీలు, శాలువాలతో ముస్లిం మత పెద్దలు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

అధికారులపై ప్రవీణ్‌ప్రకాష్ మండిపాటు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధి శ్రీకాకుళం గ్రామంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను పరిశీలించి వినియోగిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆంగ్లం, గణితం వర్క్ బుక్ ను పరిశీలించి విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల సమాధానాలను పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జేసీ అపరాజిత సింగ్, డిఈవో తాహెరా సుల్తానా, తహసీల్దార్ బి.రామానాయక్, హాస్టల్ వార్డెన్ జ్ఞానసుందరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం చల్లపల్లి నారాయణ రావు నగర్లోని బాలికల ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. **అవనిగడ్డ :** అవనిగడ్డ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దివిసీమ పర్యటనలో భాగంగా ఆయన వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థుల స్థితిగతులను పరిశీలించారు మార్చి నెల పూర్తి అయిన ఇప్పటివరకు విద్యార్థులకు పూర్తిగా పుస్తకాల పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పనితీరు అస్తవ్యస్తంగా ఉన్నదని బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారంటూ మండిపడ్డారు. పాఠశాలలో ఉపాధ్యాయులను తనిఖీ చేసే పనిని ఏ మేరకు నిర్వహిస్తున్నారని హాస్టల్లో విద్యార్థులకు ఇప్పటికీ సిలబస్ పూర్తి కాకపోవడం పట్ల ఎంఈఓ శివశంకరరావును ప్రశ్నించారు. ప్రతిరోజు మూడు పాఠశాలలు తనిఖీ చేసి ఏ నెల కా నెల ప్రోగ్రెస్ రిపోర్టును పై అధికారులకు ఎందుకు పంపడం లేదంటూ నిలదీశారు అదేవిధంగా డివైఈవో ఆర్జెడి పనితీరును కూడా ప్రశ్నించారు నెలలో ఎంత మంది ఉపాధ్యాయులను ఇన్స్పెక్షన్ చేశారని వారి పనులు పని విధానం పట్ల ఏ మేరకు పై అధికారులకు రిపోర్ట్ పంపారంటూ ప్రశ్నించారు అధికారుల నుండి సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు సోషల్ వెల్ఫేర్ రాష్ట్రాల్లో సక్రమంగా విద్యార్థులకు విద్యాబోధన జరగడం లేదంటూ వారికి పూర్తిస్థాయిలో పుస్తకాలు కూడా అందజేయడం లేదంటూ దీనిపై సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు ఆయన ప్రతి విద్యార్థి సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్జెడి జి నాగమణి స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మస్తానయ్య డీఈవో తెహరా సుల్తానా డివైఈవో యు వి సుబ్బారావు ఎంఈఓ ఎన్ శివ శంకర్ రావు వసతి గృహం వార్డెన్ బాబూరావు పాల్గొన్నారు

అవనిగడ్డలో మాట్లాడుతున్న ప్రవీణ్‌ప్రకాష్

బహుజన సాహిత్య అకాడమీ గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఆదర్శభావాలతో సమాజ హితం కోసం కృషి చేసే వ్యక్తులకు అభ్యుదయ స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సాహాన్ని అందించాలని ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) కోరారు. అలాంటి కృషి చేస్తున్న బహుజన సాహిత్య అకాడమీ సేవలు అభినందనీయమని ఆయన ప్రశంసించారు. బహుజన సాహిత్య అకాడమీ 3వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాన్ఫరెన్స్, నేషనల్ అవార్డ్స్ 2023 ప్రధానోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని) శనివారం ఉదయం నగర పంచాయతీ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులపాటి రామచంద్రరావు, ఉయ్యూరు 16 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ జంపాన పూర్ణిమలతో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 14 సాయంత్రం 5 గంటలకు బహుజన సాహిత్య అకాడమీ స్థానిక బైపాస్ రోడ్ అయ్యప్ప స్వామి గుడి సమీపంలోని గ్రీన్ ల్యాండ్ రిసార్ట్స్ ప్రాంగణంలో స్టేట్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించ తలపెట్టింది. ఈ సందర్భంగా హాజరైన అతిథులు పోస్టర్‌ను ఆవిష్కరించి బి.ఎస్.ఏ. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహుజన సాహిత్య అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జంపాన శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బిసి యువనాయకులు జంపాన రవి కుమార్, జంపాన దీపు, బిఎస్ఏ ప్రతినిధులు చింతా రాంబాబు, కటూరి సురేష్,కె.గౌతమి,కోలా దుర్గా భావాని ,నారగాని రజని తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు ఐఎంఎ రీజినల్ అకాడమీ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐఎంఎ రాష్ట్ర కాన్ఫరెన్స్ స్థానిక ఐఎంఎ హాలులో నిర్వహించారు. మచిలీపట్నం ఐఎంఎ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించే జోన్ 2 రీజినల్ అకాడమీ కాన్ఫరెన్స్, మొదటిరోజు రాష్ట్ర ఐఎంఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస రాజు, డాక్టర్ రమణ మూర్తి, డాక్టర్ అశ్విని కుమార్, డాక్టర్ బోసు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో ఐఎంఎ రాష్ట్ర సమావేశం శుక్రవారం స్థానిక ఐఎంఎ హాలులో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డా జి రవి కృష్ణ, కార్యదర్శి డా పి ఫణిధర్ పాల్గొన్నారు. వైద్య రంగంలో ఉన్న వైద్యుల సమర్థతను కాపాడుకోవడానికి, వారి రంగంలోని కొత్త, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల గురించి తెలుసుకోవడానికి ఈ కాన్ఫరెన్స్ సహాయపడుతుందని వక్తలు తమ సందేశాలు ఇచ్చారు. స్థానికంగా ఉండే డాక్టర్లకు వైద్య వత్తిలో ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చారు. ప్రెసిడెంట్ డాక్టర్ శివప్రసాద్, సెక్రెటరీ డాక్టర్ బాలసుబ్రమణ్యం, ఐఎంఎ స్టేట్ వైస్ చైర్మన్ శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

రైతులను మోసగించటం దారుణం : కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-ఉయ్యూరు

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజా కొంటామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పి మడం తిప్పి రైతులను మోసగించిందని ఏపి కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, అధ్యక్షుడు కోసూరి శివనాగేంద్రం విమర్శించారు. స్థానిక నాగళ్ల రాజేశ్వరమ్మ,జానకిరామయ్య విజ్ఞానకేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆఫ్లైన్లో మిల్లులకు తోలిన ధాన్యం ఆన్‌లైన్ చేయాల్సిందిగా జిల్లా జేసీ చెప్పారని, శుక్రవారంతో ధాన్యం కొనుగోలు నిలిపివేశారని, జిల్లాలోని పలు మండలాల్లో ఇప్పటికి నూర్పిని వరికుప్పలు ఉన్నాయన్నారు. ఈక్రాప్ నమోదుచేసిన ధాన్యం అంతా కొనుగోలు చేయకపోతే రైతులు ఏమైపోవాలని ప్రశ్నించారు. ఈనెల 15 తరువాత రబీ సీజన్‌కు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెపుతుందని ఇప్పటికే ఆఫ్లైన్లో ధాన్యం తోలి నెలలు గడుస్తుంటే మళ్లీ ఆన్లైన్ చేసిన తరవాత డబ్బులు రావడానికి ఎన్నిరోజు లు పడుతుందో అని ఆందోళన వ్యక్తంచేశారు. మిగిలిన ధాన్యం అంతా కొనుగోలు చేసి, ఆఫ్లైన్ తోలిన ధాన్యం ఆన్లైన్ చేయాలని డిమాండ్చేశారు. వీరంకి సరళ, రాజేష్, మైనేనిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

కార్మిక, కర్షక సమస్యలు పరిష్కారం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రఘు అన్నారు. ఈనెల ఐదో తేదీన జరపతలపెట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ ఉయ్యూరులోని గ్రామిక భవనంలో వాల్ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ పార్లమెంటు దగ్గర ధర్నా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.రాజేష్, జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివ నాగేంద్రం, నాయకులు తెల్లాకుల బాజీ బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్, జిల్లా సభ్యులు బి.రాజేష్, మండల కార్యదర్శి సజ్జా బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అయూబ్ ఖాన్‌కు జోగి రమేష్ సత్కారం

ప్రజాశక్తి-పెడన

వైసిపి మైనార్టీ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు అయూబ్ఖాన్‌ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సత్కరించారు. సౌదీ అరేబియా దేశంలోని మక్కా నగరంలో ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆయన పెడనకు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ గుడివాడ రోడ్డులోని డ్ లోని ఉర్దూఘర్గం షాది ఖానాలో వైసిపి మైనార్టీ నాయకులు అయుబ్ఖాన్‌కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి వ్యక్తిగత కార్యదర్శి గరికిపాటి శివ, పెడన మున్సిపల్ చైర్పర్సన్ బళ్ల జ్యోత్స్నారాణి గంగయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఖాజా, కౌన్సిలర్లు రాహేతునిస, కొసనం కరుణకుమారి, మెట్ల గోపి ప్రసాద్, బాబులాల్, కో ఆప్షన్ సభ్యులు మున్నా, సభ్యులు వీరంకి నరసింహారావు, వైసీపీ పట్టణ, మండల అధ్యక్షులు బందారు మల్లికార్జునరావు, కొండవీటి నాగబాబు, పెడన మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి రామానాయుడు, పెడన పట్టణ, మండల సచివాలయాల కన్వీనర్లు మతిన్ ఖాన్, బెజవాడ నాగబాబు, షాది ఖానా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్(పాసి), షాది ఖానా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన సిఎం : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎటుచూసినా నిరుద్యోగ యువత ఆర్తనాదాలే వినపడుతున్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ రావు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో శనివారంనాడు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు 2.30 లక్షల ఉద్యోగాలను, ప్రతి ఏ టా జనవరి 1 న జాబ్ కేలండర్ విడదల చేస్తానని ప్రకటించినా ఆచరణలో శూన్యమని విమర్శించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ , లంకె నారాయణ , బత్తిన దాసు , పి వి ఫణి కుమార్ ,తదితర ముఖ్య నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎస్ఐ దుర్గాదేవి

ఉదయం, బిక్షావతి పేర్లతో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ప్రముఖ మహిళా ఉద్యమ నాయకులు మోటూరు ఉదయం, దండమూడి బిక్షావతి వర్ధంతి సందర్భంగా శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైవుల్ రోడ్ సెంటర్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని సింగ్‌నగర్ ఎస్ఐ దుర్గాదేవి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఐద్వా సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కె.సరోజ , జి.ఝాన్సీ మాట్లాడుతూ ఉదయం, బిక్షావతి తమ జీవితాంతం మహిళాభ్యున్నతికి కృషి చేశారని, మహిళల సమస్యలపై ఉద్యమించారని కొనియాడారు. ఐద్వా ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఎంతో ఉన్నత కుటుంబాల నుండి వచ్చినా నిరాడంబర జీవితాన్ని గడిపారని తెలిపారు. మహిళల హక్కుల సాధనలో వీరి పాత్ర గొప్పదన్నారు. వీరి జీవితం మహిళలందరికీ ఆదర్శమన్నారు. ఏడేళ్లుగా ప్రతి వేసవిలో సింగ్‌నగర్ ప్రాంతంలో చలివేంద్రం, రెండు ప్రాంతాల్లో లీగల్ సెల్ నిర్వహిస్తున్నామని, కుట్టు శిక్షణ కేంద్రాలు నడుపుతున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు దేవికుమారి, సుజాత, అరుణ, విజయలక్ష్మి, పిచ్చమ్మ, లత, చంద్రమణి, మాధవి, సావిత్రి, పార్వతి పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం లోని పల్లగిరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.వో. వాటర్ ప్లాంట్ ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండి తోక అరుణ్ కుమార్ శనివారం ప్రారంభిం చారు. అనంతరం వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన దాతలు మానుకుండ సత్యనారాయణ రెడ్డి దంపతులను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము పుట్టి పెరిగిన గ్రామానికి ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో సత్యనారాయణ రెడ్డి దంపతులు ఉచిత ఆర్.వో. వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. గ్రామ సర్పంచ్ చాగంటి రవికిరణ్ రెడ్డి, చిలుకూరి బుచ్చిరెడ్డి, కోఆప్షన్ అలీషా, ఎంపీటీసీ వేల్పుల రాము పాల్గొన్నారు.

అకాల వర్షంతో మునగ పంటకు నష్టం

ప్రజాశక్తి-గంపలగూడెం : అకాల వర్షంతో రెండున్నర ఎకరాల మునగ పంటపూర్తిగా నేలకూలింది. ఎకరాకు 30 వేల రూపాయలు చొప్పున కౌలుకు తీసుకున్న ఆ రైతు కంట కన్నీరు తెప్పించింది. ఆ వర్షం గంపలగూడెం గ్రామానికి చెందిన ఆడపు కృష్ణ కోటేశ్వరరావు గంపలగూడెంలో హెచ్ బి బంకు సమీపాన రెండున్నర ఎకరాలుమునగ సాగు చేయగ, ఆయన ఆశ నిరాశైంది. పూర్తిగా పిందె, కాయ దశ ఏపుగా ఉన్న సమయంలో మాయదారి వర్షం ఆ రైతును ముంచింది. అధికారులు పంటను పరిశీలించి, పరిహారం వచ్చేలా చర్యలు చేపట్టాలని కోటేశ్వరరావు కోరుతున్నారు .

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి- మైలవరం : విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు వెళితే సాధించలేనిది ఉండదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం సోమేశ్వరరావు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తేదీన పదవ తరగతి విద్యార్థులకు జిల్లావ్యాప్తంగా మోడల్ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో మండల స్థాయిలో అధిక మార్కు సాధించిన విద్యార్థి, విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చు కోవాలని, అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం కుమార్ నాయక్,సిఐటి యు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రాజారెడ్డి,శ్రీనివాసరావు పాల్గొన్నారు.ప్రజాశక్తి - తిరువూరు : గతనెల ఫిబ్రవరి 20వ తేదీన భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), యూటీ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి మోడల్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పా ఠశాలలో ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు. ఈసం దర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా నాయకులు భరతకుమారి మాట్లాడు తూ పదవ తరగతి విద్యార్థులకు ఈ నెల 3వ తేదీ నుండి జరుగనున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. చదువు తో పాటు క్రీడల్లో, పోటీ పరీక్షల్లో విద్యా ర్థులు ముందుకు వెళ్లాలంటే ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జ్ ప్ర ధానోపాధ్యాయురాలు జయశ్రీ, ఎస్ఎఫ్ఐ తిరువూరు మండల కార్య దర్శి వెంకటలక్ష్మి, మాజీ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ నాయకులు ఇందిరా ప్రియదర్శిని, వివి ధ పాఠశాల విద్యా ర్థులు పాల్గొన్నారు.

మైలవరంలో...

తిరువూరులో...

నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ బార్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సీనియర్ న్యాయవాది మన్నెం నారాయణరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ గా బండి మల్లికార్జున రావు , జనరల్ సెక్రటరీగా పి ప్రకాష్ , వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలిపాటి భాస్కరరావు, ట్రెజరీగా సిహెచ్ లక్ష్మీ దుర్గ లేడీ రిప్రజెంటేటివ్ గా కోయా దివ్య లైబ్రరీగా పవన్ మరియు స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా షేక్ ఆజాద్ బాధ్యతలు స్వీకరించారు. 16వ అదనపు జిల్లా జడ్జి సీనియర్ సివిల్ జడ్జి సీనియర్ న్యాయవాదులు కాట్రా సత్యనారాయణ, ఎపిపి రంగా , కొనకంచి శ్రీనివాసరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, అద్దంకి మణి బాబు, తదితర సీనియర్ జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి సమస్యలు పరిష్కారానికి తోడ్పడాలని న్యాయవాదులు కోరారు

కబడ్డీ టోర్నమెంట్‌లో అమిత సాయి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ శనివారం తెలిపారు. గుడ్లవల్లేరు వేదికగా, జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ కబడ్డీ పోటీలలో మొత్తం 5 జిల్లాల నుండి 60 టీమ్స్ పోటీ పడగా, అమిత సాయి కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయి లో సత్తా చాటటం గర్వ కారణం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు తెలిపారు. ఈ పోటీలలో మొదటి స్థానం కైవసం చేసుకున్న అమిత సాయి కళాశాల కబడ్డీ టీం మెంబెర్స్ కు, టోర్నమెంట్ నిర్వాహకులు ప్రశంస పత్రాల తో పాటు విన్నింగ్ కప్ అందజేశారు. గెలుపొందిన కబడ్డీ టీం విద్యార్థులను సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ , అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్.వి పి. చిరంజీవి , ఫిజికల్ డైరెక్టర్స్ పి.శ్రీనివాస రావు , పి. శివ రామ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

విద్యార్థులు ఆల్‌రౌండ్ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- ఘనంగా బ్లూమింగ్ డేల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాలపై ఆసక్తిని పెంచుకొని, ఆల్ రౌండర్ గా ఎదగాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి అన్నారు. బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ 5వ వార్షిక ఫౌండర్స్ డే శనివారం సాయంత్రం స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమ చంద్రా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా విద్యా బోధనలో కూడా మార్పులు వచ్చాయని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో బ్లూమింగ్ డేల్ స్కూల్ చక్కని విద్య అందిస్తుంది అన్నారు. ముఖ్యంగా చిన్నారులో సజనాత్మకత పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలన్నారు. నలంద విద్యా సంస్థల ఛైర్మన్ విజయ బాబు అట్లూరి మాట్లాడుతూ చక్కని విలువలతో కూడిన విద్యను అందించేందుకు బ్లూ మింగ్ డెల్ స్కూల్ నీ ప్రారంభించినట్టు తెలిపారు. విద్యార్థులలో స్కిల్ పెంపొందించే విధమైన బోధన జరుగుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ బాకులారాట్ స్కూల్ గా గుర్తింపు పొందిన ఏకైక స్కూల్ అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, స్కిల్స్,నిపున్యతను పెంపొందించే విధంగా తయారుచేస్తున్న ట్లు తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నాం

- కెవిఆర్ అకాడమీ దే స్కాలర్స్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు

విజయవాడ : విద్యలవాడ విజయవాడలో సరికొత్త విద్యా ప్రణాళికతో సామాన్య విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నట్లు కెవిఆర్ అకాడమీ దే స్కాలర్స్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.వెంకటేశ్వ రరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ సంవత్సరం ఇంటిగ్రేటెడ్ ఐఐటీ-జేఈఈ, ఎన్ఇఇటి ప్రోగ్రామింగ్ కోర్సులను అంది స్తున్నట్లు వివరించారు. బోధనలో 45 సంవత్సరముల అనుభవం, అత్యంత నైపుణ్యం కలిగిన లెక్చరర్లతో అనేక వేలమందిని ఇంజనీర్లు, డాక్టర్లుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ అకాడమిక్ ఇయర్ జూన్ నుండి తరగతులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. తమ విద్యాసంస్థలో అత్యాధునికంగా రూపొందించిన ఏసి తరగతి గదులు, మంచి అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది, భౌతికశాస్త్రం పై ప్రత్యేక దష్టి, పూర్తిస్థాయి ల్యాబ్‌లు, అన్ని తరగతి గదులకు సిసి కెమెరాలు తదితర సౌకర్యాలు ఉన్నట్లు వివరించారు. విద్యార్థుల సౌకర్యార్థం విజయవాడలో అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు విజయవాడ లబ్బీపేట, బందర్ రోడ్‌లో గల కె.వి.ఆర్ అకాడమీని సంప్రదించవచ్చన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో ఏప్రిల్ 5 నుండి 9 వరకు నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్-యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ (పురుషులు) ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేం దుకు కృష్ణా విశ్వవిద్యాలయం సాఫ్ట్‌బాల్ (పురుషులు) జట్టును ఎంపిక చేశారు. కృష్ణా విశ్వవిద్యాలయం జట్టు ఈ టోర్నీలో పాల్గొనేందుకు ఏప్రిల్ 2న విజయవాడ నుండి బయలుదేరి చండీగఢ్ వెళ్లనుంది. ఈ సందర్భంగా విజయవాడ విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో కృష్ణా సాఫ్ట్‌బాల్ (పురుషులు) జట్టుకు క్రీడా దుస్తులను శనివారం పంపిణీ చేశారు.కృష్ణా యూనివర్సిటీ జట్టు క్రీడాకారులకు వికాస్ ఎడ్యుకేషనల్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రటరీ, కరస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి క్రీడా దుస్తులను అందజేశారు. వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజు, వైస్ ప్రిన్సిపాల్ బి ఉదయ్ కుమార్, లెక్చరర్లు జి రఘునాథ్, డి రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యం

- గన్నవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో యాక్షన్ ప్లాన్
- ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయుల కృషి : హెచ్‌ఎం అనిత

ప్రజాశక్తి- గన్నవరం

గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. ఇక్కడి చదివిన విద్యార్థినీ విద్యార్థులు నేడు దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో ఉన్నతస్థాయిలో స్థిరపడ్డారు. అనేక రంగాల్లో కీలక వ్యక్తులు, శక్తులుగా రాణిస్తున్నారు. ఈ ఏడాది పదోతరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను తయారుచేసి హెచ్‌ఎం అనిత సారథ్యంలో ఉపాధ్యాయులు అమలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. మిగతా వారు కూడా ఉత్తమ మార్కులు సాధించేలా తర్ఫీదు ఇచ్చారు. గతేడాది పదోతరగతిలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. 30 శాతం మంది ఉత్తీర్ణులు కాలేదు. ఈ ఏడాది సరికొత్త ప్రణాళికాతో విద్యాసంవత్సరం ప్రారంభంనుంచే పక్కా యాక్షన్‌ప్లాన్‌తో ఉపాధ్యాయ బృందం కృషి ప్రారంభించింది. బాలికలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. నూరుశాతం ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక

ప్రణాళికతో బోధన పూర్తిచేశారు. రిజిజన్లు, సబ్జెక్టు టెస్టులు పక్కా ప్రణాళికలతో పూర్తిచేశారు. ఈ ఏడాది 112 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు సిద్ధమయ్యారు. అందులో ఇంగ్లీష్ మీడియం 71, తెలుగు మీడియం 41 మంది ఉన్నారు. ప్రస్తుతం పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల్లో ఒక్కొక్కరు తొమ్మిది మంది విద్యార్థులను దత్తత తీసుకొని ప్రత్యేక శ్రద్ధతో చదివిస్తున్నారు. నూటికి నూరు శాతం ఫలితాల సాధన లక్ష్యంగా పాటుపడుతున్నారు.

ప్రతి విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధతో బోధన

అనిత, హెచ్‌ఎం, గన్నవరం బాలికోన్నత పాఠశాల

ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థినులందరూ ఉత్తీర్ణత సాధించేలా పక్కా యాక్షన్ ప్లాన్‌తో కృషిచేశాం. పిల్లల విషయంలో చదువు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ ఏడాదిలో ఐదు సార్లు పేరెంట్స్‌తో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటుచేశాం. ప్రతి విద్యార్థిని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో కలిసి మాట్లాడాము. పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం. పలు సూచనలు చేశాం. ప్రత్యేక శిక్షణా తరగతుల్లో అన్ని సబ్జెక్టులకు సంబంధించి సమగ్రమైన అవగాహన, పరిశీలన, జవాబులు చెప్పించటం వంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చాం.ఉదయం 8:15 నుంచి 9.15 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5:30 వరకు ఈ శిక్షణా తరగతులు కొనసాగాయి. సాయంత్రం వేళల్లో ఎక్కువ సమయం చదివించటానికి ప్రాధాన్యత ఇచ్చాం. విద్యార్థులకు ఆకలి ఇబ్బందులు ఎదురవ్వకుండా దాతల సహకారంతో అల్పాహారం వంటి ఏర్పాట్లు చేశాం. మంచి ఫలితాలు సాధించేందుకు స్టడీ మెటీరియల్‌ను అందజేశాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్రమైన ప్రణాళికాతో శిక్షణా తరగతులు కొనసాగాయి. మంచి ఓర్పు, నేర్పుతో ఉపాధ్యాయులు బాగా కృషి చేసి విద్యార్థినులను చదివించారు.

మంచిమార్కులు సాధిస్తాం

సిహెచ్. మౌనిక, విద్యార్థిని

తరగతి గదిలో చెప్పే పాఠాలలో ఏదైనా సందేహాలు కలిగినప్పుడు వాటిని పాఠశాల ముగిసిన అనంతరం నిర్వహించే శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుంటున్నాం. దీంతో ఇంటికి వెళ్లి ఎలాంటి ట్యూషను లేకుండా చక్కగా చదవగలిగాం. మంచి మార్కులు సాధించగలమనే నమ్మకం కల్గింది.

సరళమైన రీతిలో విద్యా బోధన

డి.దివ్య రాణి, విద్యార్థిని

సరళమైన రీతిలో ఉపాధ్యాయులంతా మంచి విద్యాభ్యాసన చేశారు. మా ప్రిపరేషన్‌కు ఇది ఎంతగానో బాగా దోహదపడింది. నిష్ణాతులైన సీనియర్ ఉపాధ్యాయులచే ఆరు పేపర్ల ప్యాటన్, ఎగ్జామ్ ఓరియెంటెడ్లో మోడల్ పేపర్స్ విత్ ఆన్సర్స్ రూపొందించారు. అన్ని స్థాయిల విద్యార్థులకు ఉపయోగ పడే మోడల్ టెస్ట్ పేపర్లను మాకు అందజేశారు. అవి మాకు ఎంతగానో ఉపాయోగ పడుతున్నాయి. పరీక్షల సన్నద్ధతకు పలు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. అవిమాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

ప్రణాళికాబద్ధంగా చదివించాం

క.మేరీ గ్రేస్, టీచర్

ఈ ఏడాది ఆరు పేపర్లు కావడం, అందులో సైన్స్ పేపర్ పార్ట్-ఎలో భౌతిక, రసాయన శాస్త్రం, పార్ట్-బిలో జీవ శాస్త్రం ఉండ టంతో 3.15 గంటల వ్యవధిలో పరీక్ష నిర్వహిస్తున్నారు. గతంలో రెండు పేపర్ల విధానం ఉండేటప్పుడు ఒత్తిడి లేకుండా పరీక్ష రాసేవారు. ఇప్పుడు రెండు పేపర్లు కలిపి ఒకే రోజు నిర్వహించడం వల్ల సమయం చాలదు. ప్రణాళికాయుతంగా మార్పు కుని పరీక్షలంటే ఆందోళన చెందకుండా మంచి మార్కులు వచ్చేలా ఉపాధ్యాయుల మార్గనిర్దేశంలో పయనిస్తున్నారు.

20 ఏళ్లుగా సామాజిక సేవలు

లెజెండ్ సోషల్ సర్వీసెస్ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్పస్వామి

ప్రజాశక్తి-కోడూరు

లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆ సంస్థ అధ్యక్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 3వ ఉచిత కంటి నరాలు (రెటీనా) వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటుచేశామన్నారు. గతంలో నిర్వహించిన రెండు వైద్య శిబిరాల్లో సుమారు 100 మందికి పైగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా జరిగాయన్నారు. ప్రఖ్యాత మధురై అరవింద కంటి ఆసుపత్రి, బెంగుళూరు మింటో ఆసుపత్రిలో విశేష ప్రావీణ్యం గడించిన గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ గొరిపర్తి ద్వారా (నాగమణి రెటీనా ఇనిస్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ (మచిలీపట్నం) వారిచే ఈ కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆరోగ్యశ్రీ కార్డుదారులకు ప్రత్యేక చికిత్స, ఉచిత ఆపరేషన్లు, కంటి శుక్లాలను పరీక్షించటం, కంప్యూటర్‌పై కంటి పరీక్షలు, నీటికాసులు, కంటి నరాలను పరీక్షిస్తారని వివరించారు. కోడూరులోని శ్రీ దానాశక్తి ఆర్యవైశ్య ప్రార్థనా మందిరంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటుచేశామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు : కైలే

ప్రజాశక్తి పెదపారుపూడి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుంటున్నారనీ, ఇది తమకు ఎంతో సంతోషంగా ఉందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కైలే అనిల్‌కుమార్

పెదపారుపూడి గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత మూడురోజులుగా ఇదే గ్రామంలో పర్యటనలు కొనసాగుతున్నాయి. శనివారంనాడు ఎస్సీ ఏరియాలోని అంగన్వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే పరిశీలించారు.సూపర్వైజర్ నాగమణిని పిల్లలకు సక్రంగా పోషక ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, వెలగల పద్మ, పిఎసిఎస్ అధ్యక్షులు తుమ్మల కోటేశ్వరరావు, గోళ్ళ సోమేశ్వరరావు, పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిక్కుర్తి వరప్రసాద్, బీసీ సెల్ నాయకుడు జాజుల నాగరాజ్, చిన్నారి, నాలి రఘు, బొల్లవరపు శరాబంది, ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, తహశీల్దార్ వి.నాగభూషణం, ఇఒ పిఆర్‌డి నాగిరెడ్డి, సర్పంచులు అప్పికట్ల ఆశాజ్యోతి, వికృత స్వాతి, పి.రమేష్, ప్రత్తిపాటి హర్షవర్ధన్‌రావు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రోటరీ సహకారం

ప్రజాశక్తి-గన్నవరం

ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఎంతైనా అవసరం ఉందని హెచ్‌ఎం దాసరి నవభారతి అన్నారు. దావాజీగూడెం ఎంపీపీ పాఠశాల డైనింగ్ హాలులో రోటరీ క్లబ్

విద్యార్థులతో మాట్లాడుతున్న రోటరీ ప్రతినిధులు

ఆఫ్ అమరావతి ఆధ్వర్యంలో రూ.60వేలు విలువచేసే లంచ్ టేబుల్స్ ఫ్యాన్, గ్రిల్ ఏర్పాటుచేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ అమరావతి ప్రతినిధులు పేద పిల్లల సౌకర్యార్థం సామాగ్రిని సమకూర్చటం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ గవర్నర్ వి.భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు విస్తతంగా చేస్తున్నట్లు తెలిపారు. రోటరీ సభ్యులు సేవలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. అధ్యక్షులు డాక్టర్ కె.రహేష్, సెక్రటరీ కార్యదర్శి డాక్టర్ ఓలోస్ గోరా, శ్రీకర్, డాక్టర్ సుదీప్తి, ఉపాధ్యాయులు కుమారి, ఝూన్సీ పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వ విద్యాలయం పరిధిలో ఎన్‌సీసీ విభాగం నిర్వహించిన జాతీయ జెండా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డి.రామశేఖర్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై.కె.సుందర కృష్ణ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బాబురెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాంబాబు తదితరులు మాట్లాడారు. జాతీయ జెండా ఆవిర్భావ దినోత్సవం గొప్పతనం, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య గురించి సోధాహరణంగా వివరించారు. ఎన్‌సిసి విద్యార్థులు జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ, జాతీయ జెండా రంగులు, గొప్పతనాన్ని వివరించారు. అథితులను ఘనంగా సత్కరించారు.

వేడుకల్లో పాల్గొన్న ఎన్‌సిసి కేడెట్లు, ప్రొపెసర్లు తదితరులు

రహదారిని నిర్మించాలని టిడిపి నిరసన

ప్రజాశక్తి-కోడూరు

వైసిపి ప్రభుత్వం బూటకపు మాటలు మాని కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారిని వెంటనే నిర్మించాలని కోరుతూ కోడూరు మండల టిడిపి నేతలు ప్రధాన రహదారిపై శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు మాట్లాడుతూఇంకా అబద్ధపు ప్రచారాలతో ప్రజలని ఎన్ని సంవత్సరాలు మోసం చేస్తారని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ముంచి వేశారన్నారు. వెంటనే రహదారి పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కాగిత రామారావు, బొలిశెట్టి విఠల్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢమరుకం అందజేత

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక మెయిన్‌రోడ్డులోని శ్రీవిఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానానికి విస్సంశెట్టి కృష్ణకిషోర్ రూ.13వేలు విలువ చేసే ఢమరుకంను అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయ పాలకమండలి సభ్యులు, ఇఒ వి.డి.డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అందజేస్తున్న విస్సంశెట్టి కృష్ణకిశోర్

10 నుండి బ్యూటీషియన్ కోర్సు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌ఆన్ సంయుక్త ఆధ్వర్యాన మహిళల్లో స్వయం ఉపాధిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈనెల 10వ తేదీ నుండి 'బ్యూటీషియన్ కోర్సు'ను ప్రారంభిస్తున్నామని ఎంబివికె మహిళా శిక్షణా విభాగం కన్వీనర్ పి.విజయ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ గవర్నర్‌పేట రాఘవయ్యపార్కు సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 3 నెలల పాటు ప్రతిరోజూ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు థ్రెడ్డింగ్, వాక్సింగ్, హెయిర్కట్, పెడిక్యూర్, మానిక్యూర్, ఫేషియల్స్ అంశాల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 8వ తేదీలోపు తమ పేర్లను విజయవాడ గవర్నర్‌పేట రాఘవయ్య పార్కు సమీపంలోని తమ కార్యాలయంలోగాని, 0866 2578044, 9490098021 నెంబర్లలోగానీ సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

మహిళల ఆర్థిక స్వాలంబనే ఆసరా లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : మహిళా ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా వైఎస్సార్ ఆసరా పథకాన్ని అమలు చేసి ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా మహిళల కళ్లలో ఆనందం చూడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. వైఎస్సార్ ఆసరా వారోత్సవాలలో భాగంగా నగర పరిధిలోని 9వ డివిజన్ 14వ డివిజన్‌లో మహిళా లబ్దిదారులకు మూడవ విడత ఆసరా ఆర్థిక సహాయం చెక్కు శనివారం పటమట గులాబీతోటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ మహిళలకు అందజేశారు. కలెక్టర్ మట్లాడుతూ 80 లక్షల మంది మహిళలకు రూ.25,500 కోట్లను చెల్లించేందుకు ముఖ్యమంత్రి పూనుకున్నారని అన్నారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రూ.17,700 కోట్లను మహిళల ఖాతాలలో జమ చేసినట్లు చెప్పారు.

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

I.A.No.214/2023, O.S.No.182/2021

Between:

Munduri Veera Brahmendra, S/o. Veera Venkata Satya Surya Chandra Sekharam, Hindu, aged 42 Years, Business, R/o. 104-8-115, Santhi Nagar, Hukkumpeta, Rajamahendravaram, RJCJC

...Plaintiff

AND

Neeli Sarveswara Rao, S/o. Subba Rao, C/o. N.P.Srinivasa Rao, Hindu, aged 61 years, Retired Employee, R/o. D.No. 32-15-28, Brahmananda Reddy Nagar, Visalandhra Road, Vijayawada-520 004, Vijayawada JCJ.

...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.20-04-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు దావాను** మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, **ఎం.నవీన్‌కుమార్**
01-4-23. అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజ శ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

I.A.No. 245/2023
in
O.S. No: 100/2023

Between:

వీర్ల వరలక్ష్మి

...పిటీషనర్/ప్లైంటిఫ్

AND

హర్షిత్ మహరిషి

...రెస్పాడెంట్ /డిఫెండెంట్

S/o.ఎస్ నాగరాజు
R/o. D.No.76-8-20, 2nd ఫ్లోర్,
సాయి భవాని టవర్స్, స్వాతి థియేటర్ ప్రక్కన,
భవానిపురం, విజయవాడ-12

పై నెంబరు దావాలో ప్రతివాదికి నోటీస్ సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసుద్వారా జారీ చేయుటకు ది. 24.04.2023 తేదిన వాయిదా వున్నది. కాబట్టి మీరు ఆరోజు ఉ.10:30 గంటలకు పై వారి కోర్టులో స్వయంగా గాని లేక మీ తరుపు అడ్వకేట్ గారు గానీ హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీపై పరోక్షముందు తీర్మానింపగలరని యిందుమూలంగా తెలియజేయుటమైనది.

వాయిదా తేది: 24.04.2023

ఇట్లు

శ్రీ గోరుకంటి వెంకటేశ్వర రావు
అడ్వకేట్ ఫర్ పిటీషనర్/ప్లైంటిఫ్
D.NO: 9-74-22, తమ్మినవారి వీధి,
కొత్తపేట, విజయవాడ-1

In the Court of the Hon'ble Addl. Senior Civil Judge, Eluru

H.M.O.P. No. 133/2021

Between:

Sri Balusu Kishore Babu ***...Petitioner***

AND

Smt. Balusu Chaitanya and another ***...Respondents***

పై నంబరు పిటీషనులో R1: Smt. Balusu Chaitanya W/o. Kishore, R/o. Flat No. FF2, Sai harsha Apartment, Opp to Hanuman Temple, Hanuman Nagar, Ramavarappadu, Vijayawada, Krishna Dist., R2: Sri Ravi Phani Raj Kumar, S/o. Bala Krishna, R/o. Flat No. FF2, Sai Harsha Apartment, Opp to Hanuman Temple, Hanuman Nagar, Ramavarappadu, Vijayawada, Krishna Dist., అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 10-04-2023** వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరోక్షములు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఏలూరు **ఈ.శ్రీనివాసబాబు**
ది.10-03-2023 అడ్వకేట్, ఏలూరు

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.2419/2019 IN A.O.P. No.9/2016

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
....DHR/Claimant
Vs
Venkata Linga Rao Gudivaka
Swapna Bade . ....JDRs/Respondents

NOTICE TO JDR 1 &2/ RESPONDENT

Venkata Linga Rao Gudivaka,
S/0 Nancharaiah, D No 2-272,
Suri Vari Veedhi, Ramavarapadu,
Near Sbi - 521108.
Swapna Bade, W/O Ashok Kumar,
D No 74-6/6-1/6-9b, Ward No 47
Patamata, Ayyappa Nagar,Anil Street,
Vijayawada-520010

Take notice that the above Execution Petition filed by the DFIR/ Climant praying orders against JDR -1&2. The same is posted to 04-04-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(By order of the Hon'ble Court)

Bathula Venkateswarlu
Advocate,
D.no 30-19-6, Chaparala vari Street,
Seetharamapuram,
Vijayawada - 520002
Mobile No.7702342345

IN THE COURT OF THE HON□BLE III ADDL. JUNIOR CIVIL JUDGE AT, VIJAYAWADA
E.P. No. 39/2022 in O.S. No. 1109/2019

Between
Seelam Parvathi ... DHR/ Plaintiff
And
K.J. Franklin .... J.Dr. / Respondent
To,
JDr/ Respondent Address :-
K.J. Franklin, S/o Judson, Hindu, aged about 52 years, D.No. 8-15, Gaddevari street, Kamayyathopu, Kanuru, Penamaluru Mandal, Krishna District.

సదరు పై నెంబరు అనగా ఇ.పి. 39/2022లో జెడిఆర్ ప్రతివాది గా వున్నారు. కోర్టువారు ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ది. 11-4-2023 తేదీకు పేపరు పబ్లికేషన్ ద్వారా తెలుపమని చెప్పినారు. కావున 11-4-2023 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై కోర్టుముందు ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల మీ నెంబరు ఇ.పి. 39/2022 మీ పరోక్షముగా తీర్మానించబడును.

S.Lenin,
Advocate,
D.No. 74-12-6/8A
Sivaji nagar, Electricity Colony,
vijayawada-7.
Cell : 99088 73140.

మహారాజశ్రీ మార్యాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 182/2021

ముత్తారెడ్డి వెంకటసుబ్బారెడ్డి అలియాస్ సుబ్బారెడ్డి
...వాది

వర్సెస్

తెల్లగడ్డల బాలవర్ధిరాజు ...ప్రతివాది
టు,
తెల్లగడ్డల బాలవర్ధిరాజు, తండ్రి: పిచ్చయ్య,
ఇంటి నెం: 76-17-806, మూడవ అంతస్తు,
43వ వార్డు సచివాలయం ఎదురు,
ఊర్మిళా నగర్, పార్క్ సెంటర్, విజయవాడ

పై నెంబరు ఓ.ఎస్. 182/2021లో కోర్టు వారు ప్రతివాదికి నోటీసులు ఎన్ని పర్యాయములు జారీ చేసినను, అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 24-04-2023న స్వయముగా కానీ, మీ వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 24-04-2023
మార్యాపురం ఇట్లు
బి. కాశయ్య,
అడ్వకేట్, మార్యాపురం.
సెల్: 9912726289.

INTHE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT MACHILIPATNAM
E.P.No.156/2018 in A.C.P.No. 09/2018.

Between :
Margadarsi Chit Fund Pvt.Ltd., Represented by its Manager-cum-Foreman, Machilipatnam
... Petitioner / DHR
AND
Mr. Penumatsa Madhusudhana Rao & others ...Respondents / JDR□s

పై నెంబరు డిహెచ్‌ఆర్ కు జెడిఆర్ నుండి రావలసిన డిక్రీ బాకి క్రింద 6వ జెడిఆర్ అయిన పెనుమత్స లక్ష్మీ ఉషాకు ఇక్రిహారు దాఖలా స్థిరాస్తిపై కోర్టు వారి ఎదుట ది.13-04-2023 ఉదయం 10.30.ని॥ల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య వేలం ద్వారా విక్రయించుటకు కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినారు. కావున వేలం పాటలో పాల్గొనదలచిన పాటదారులు కోర్టువారి ఎదుట హాజరు అయి పాటలో పాల్గొనవచ్చును.

Immovable property of house beaering D.No.15/207-39-1, ward No.15, R.S.No. 199, Extent of 204.16 Sq.Yds together with 170.70 sq.Mts. Situated in Dasarivari Street, Machavaram, Machilipatnam, Krishna District, Within the jurisdiction of Register office (OB), Matchilipatnam, bounded as follows: East: site of P.Malleswara rao - 36.9 ft. South: site of Kolluri Krishna Murthy and Sannala Geetha and Panditha Rajeswari - 50ft. West: 33ft. width Road - 36.9ft, North: 6ft width joint pathway - 50ft.
DHR విలువ: రూ.22,00,000/–
అమీనా విలువ: రూ.35,00,000/–
Market Value : Rs.32,29,120/-
వేలం వాయిదా ది.13–04–2023
Further hearing date: 20-04-2023
Note:EC దాఖలా అన్యాక్రాంతము ఏమియును లేవు.
// By Court order//
Machilipatnam
Date: 01-04-2023

Sri Md.Zafrullah
Advocate
Machilipatnam.

పాస్‌పోర్టు పోయినది

గన్నవరం మండలం, వీరపనేనిగూడెం గ్రామమునకు చెందిన శనగల నందిని తండ్రి. శంకరరెడ్డి, డోరు నెం. 2-34, వీరపనేనిగూడెం, (ఆధార్ నెం. 7005, 0091 6201) అను నేను ది. 24.03.2023న తేదీన వీరపనేనిగూడెం గ్రామము నుండి పెద అవుటపల్లి గ్రామమునకు వెళుతుండగా నాకు చెందిన నెం. **U2190086** గల ఒరిజినల్ ఇండియన్ పాస్‌పోర్టు మార్గమధ్యమమున పోయినది. నా పాస్‌పోర్టు ఎవ్వరికైననూ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు ఫోన్ చేసి ఇవ్వగలరు.

ఇట్లు,
శనగల నందిని
తండ్రి. శంకరరెడ్డి,
సెల్ నెం. 7032067992

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.1728/2019 IN A.O.P. No.1061/2016

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
.... DHR/Claimant
Vs
1. Ch Sundara Rao
2. Neredu Venkata Ramana Reddy
...... JDRs/Respondents

NOTICE TO JDR NO.1/ RESPONDENT

Ch.Sundara Rao, D.No.41-1/14-4, Ranadheer Nagar, Krishna Lanka, Vijayawada - 520013.

Take notice that the above Execution Petition filed by the DHR/Climant praying orders against JDR-1. The same is posted to 04-04-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(By order of the Hon'ble Court)

SK ABDUL AZEEM, L.L.M,
Advocate, D.NO: 54-4-22, Plot No.34,
Block No.E-25, 3rd Cross Disposal
Road, J.Autonagar, Vijayawada -
520007 Cell No: 9392100578.
Mail ID: azeemllb@gmail.com

టి.సి. పోయినది

ఎన్‌టిఆర్‌జిల్లా, మైలవరం మండలం, చంద్రగూడెం గ్రామకాపురస్తుడు శీలం ప్రతాపరెడ్డి తండ్రి: కృష్ణారెడ్డి అను నేను గత నెల మార్చి 20వ తేదీన (10 రోజుల క్రితం) చంద్రగూడెం నుండి మైలవరం ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యంలో నా 10వ తరగతి టి.సి. ఎక్కడో జారిపోయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ సెల్ నెం. 98481 48743 కు తెలుపగలరు. తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు,
శీలం ప్రతాపరెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి,
ఇంటినెంబర్ : 5-120, చంద్రగూడెం,
మైలవరం మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

మహారాజశ్రీ ఐ.ఎ. అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ
ఓ.యస్. 896/2020

బిట్వీన్
పిళ్లా లక్ష్మీప్రసాద్ .... వాది
వర్సెస్
1. శ్రీమతి సింధియ గీతాభవాని
2. సింధియ కళ్యాణచక్రవర్తి

నోటీసు

టు
ది1 : శ్రీమతి సింధియ గీతాభవాని, భర్త : కళ్యాణచక్రవర్తి, వేదా అపార్ట్‌మెంట్, 'బి' ఫ్లస్ట్‌బ్లాక్, 108 గౌతమ్ పబ్లిక్ స్కూల్ దగ్గర, బైపాస్‌రోడ్డు, గుడివాడ, కృష్ణాజిల్లా.
ది2 : సింధియ కళ్యాణచక్రవర్తి, తండ్రి గణపతిరావు, వేదా అపార్ట్‌మెంట్, 'బి' ఫ్లస్ట్‌బ్లాక్, 108 గౌతమ్ పబ్లిక్ స్కూల్ దగ్గర, బైపాస్‌రోడ్డు, గుడివాడ, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావా మీపైన దావాను దాఖలు చేసివున్నారు. మీ యొక్క హాజరు నిమిత్తం పై కోర్టులో ది.6-4-2023న వాయిదా అయివున్నది. సదరు తేదిన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరు కావలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

టి.వి.యల్.నరసింహారావు,
అడ్వకేట్,
సత్యనారాయణపురం, విజయవాడ- 520011
సెల్ : 9885603779

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు

ఎన్‌టిఆర్ జిల్లా.
Rc.No.A1/29/2022 Dt. 01-04-2023
టెండర్ - కం - బహిరంగవేలము ప్రకటన (3వ పర్యాయము)

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు, యన్‌టిఆర్‌జిల్లా నందు శ్రీ అమ్మవారి హక్కు భుక్తములలోని వివిధ సర్వే నెంబర్లలో గల ఈ దిగువ తెలియపరిచిన భూములకు కౌలు నిమిత్తం 2023-24 నుండి 2025-26 వరకు అనగా మూడు (3) సంవత్సరాల కాలపరిమితికి ది.12-04-2023 ఉదయం 11-00 గం.లకు దేవాలయ బేడా మండపము నందు బహిరంగ వేలము నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

వ.నెం.	సర్వే నెం.	గ్రామము	విస్తీర్ణం య.సెంట్లు	మెరక/పల్లం	ధరావత్తుసొమ్ము
1.	697/1,697/8	పెనుగంచిప్రోలు	5.09	పల్లం	10,000/-
2.	697/6	పెనుగంచిప్రోలు	2.00	పల్లం	4,000/-
3.	50	పెనుగంచిప్రోలు	12.39	మెరక	25,000/-
4.	50,51	పెనుగంచిప్రోలు	6.00	పల్లం	12,000/-
5.	50,51	పెనుగంచిప్రోలు	6.00	పల్లం	12,000/-
6.	50,51	పెనుగంచిప్రోలు	6.00	పల్లం	12,000/-
7.	179/3, 179/7	దత్తత దేవాలయం ముచ్చింతల	0.90	మెరక	2,000/-

8) ఇ-ప్రొక్యూర్‌మెంట్ - కం - టెండరు ప్రకటన E-17218Rev61-TempoTemp(TM)/2STA-2022

ఇ-ప్రొక్యూర్‌మెంట్ - కం- టెండరు ప్రకటన (2వ పర్యాయము)	శ్రీ అమ్మవారి దేవస్థానమునకు అవసరమైన పూలు, పూలదండలు సరఫరా ది.01-05-2023 నుండి ది.31-03-2024 వరకు (11 నెలలు)	ధరావత్తు రూ. 1,00,000/-

షరతులు :

1) పైన తెలిపిన బహిరంగ వేలం పాటలు G.O.M.S. No. 425 నందలి నిబంధనల ప్రకారం మరియు దేవాదాయ ధర్మాదాయ చట్టం అనుసరించి 30/87 లోని అందు నిబంధనలను అనుసరించి శ్రీయుత కమీషనర్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ, గొల్లపూడి, విజయవాడ వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి నిర్వహించబడును.
2) బహిరంగ వేలములో పాల్గొనువారు తమకు తమకు సంబంధించిన ఆధార్‌కార్డు / ఓటరు గుర్తింపు కార్డు / చిరునామా ధృవీకరణ పత్రము తప్పని సరిగా ఒరిజినల్ మరియు జిరాక్సు కాపీతో పాటకు హాజరు కావలెను.
3) పాటదారులు ధరావత్తు సొమ్మును కార్యనిర్వహణాధికారి, శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు వారు పేరున డి.డి.రూపములో మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.
4) పై లీజు హక్కులకు సంబంధించి సీల్డు టెండర్ మరియు బహిరంగ వేలము నిర్వహించబడును. టెండర్ షెడ్యూల్ జారీ తేది : 2-4-2023 నుండి ది.11-4-2023 వరకు, టెండరు దాఖలు తేది: 12-4-2023 ఉదయం 11.00 గం.ల వరకు బహిరంగ వేలము ముగిసిన తదుపరి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండరు బాక్సు తెరువబడును.
5) హెచ్చుపాటదారుడు పాట ముగిసిన వెంటనే G.O.M.S. No. 425 ప్రకారం ప్రతి సంవత్సరం హెచ్చుపాట మొత్తం ముందస్తుగా బ్యాంకు ద్వారా చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు. అట్లు చెల్లించని యెడల ఎటువంటి నోటీసు లేకుండా ధరావత్తు సొమ్మును దేవస్థానం నిధులకు జమచేసి తిరిగి బహిరంగ వేలము నిర్వహించబడును.
6) వ.నెం. 8నకు సంబంధించి టెండరు షెడ్యూల్ జారీ తేది: 2-4-2023 నుండి ది.11-4-2023 వరకు, టెండరు దాఖలు తేది : 12-4-2023 ఉదయం 12.00 గం.ల వరకు. అదేరోజు టెండరుదారుల సమక్షంలో టెండరు బాక్సు తెరువబడును. ది. 2-4-2023 నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ నందు www.apeprocurement.ap.gov.in అందుబాటులో ఉండును.
7) మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

జి.వి.డి.యన్.లీలాకుమార్,
కార్యనిర్వహణాధికారి.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-పమిడిముక్కల

పమిడిముక్కల మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై శనివారంనాడు సామాజిక తనిఖీ గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం ప్రొసీడింగ్ ఆఫీసర్ శ్రీలత మాట్లాడుతూ 721 ఉపాధి పనులు, 14,946 పంచాయతీరాజ్ పనులు జరిగాయన్నారు. హనుమంతపురం, వేల్పూరు, అమీనాపురం కూలీల పేమెంట్ల చెల్లింపుల్లో 14,940 తేడా కనిపించిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుధా ప్రవీణ్, ఏ పి ఓ వెంకటేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, పంచాయతీరాజ్ ఎఇ చరాబందిరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దగా పడ్డ దళిత జాతి కార్యక్రమం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం నియోజకవర్గం తాల్లపాలెం పంచాయతీ రాయపల్లి గ్రామంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వైసిపి పాలనలో దళితులకు జరిగిన అన్యాయంపై దళితవాడలో జగన్ రెడ్డి చేతిలో దగాపడ్డ దళిత జాతి అనే కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో దళితులకు ఇచ్చిన అనేక పథకాలను ఈ ప్రభుత్వం రద్దుచేసి నట్టేట ముంచిందన్నారు. ఎస్.సి. సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకు లింకు లోన్ రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ నాయకులు మద్దాల బాబురావు ,కొక్కిలిగడ్డ శతానంద కిషోర్, దేవరపల్లి అనిత, లింగం విజయ్, చిన్నం శేఖర్, వసంత కుమారి,నాగమ్మ, రాయపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు గంట బిక్షం,మోదుగుమూడి వెంకటేశ్వరరావు, గంట విజయ్ కుమార్ ,మరియు రాయపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఉంగుటూరు ఎంపిడిఒ జి.ఎస్.వి.శేషగిరిరావు అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇందుపల్లి గ్రామంలోని రైల్వే గేటు దగ్గరి ప్రజలు నీళ్ళు లేక గత కొన్ని సంవత్సరాల నుంచి పడుతున్న ఇబ్బందులను గుర్తించిన గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఆదేశాల మేరకు పైప్ లైన్ ఏర్పాటు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. నీళ్ళ సౌకర్యం కోసం రైల్వే గేటుకు రెండు వైపులా పైపు లైను విస్తరణకు రూ.2.50 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ సర్పంచ్, బి.వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కె.వెంకట్రామయ్య, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి భాష, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్‌టిసి పురోభివృద్ధికి ప్రభుత్వం కృషి : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

ఆర్టీసీ పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ తెలిపారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండులో గన్నవరం నుండి హైదరాబాద్‌కు నూతన బస్ (బి హెచ్ఇ ఎల్)సర్వీస్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల వల్లనే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తక్కువ ఖర్చుతో రవాణా సేవలు అందుతున్నాయని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో కొత్త బస్సులను తీసుకు రావడంతో పాటు మారుమూల పల్లెలకు సైతం బస్సులు వెళ్లేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. గన్నవరం ఆర్టీసీ డిపో వల్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు బస్సు సర్వీసులు నడపడంతో ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. డిపో అభివృద్ధికి కార్మికులు, అధికారులు అవసరమైన కృషి చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అవసరాలను తీర్చేందుకు సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారని విజయవాడ ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ తాతనేని పద్మావతి పేర్కొన్నారు. విజయవాడ జోన్లో గన్నవరం డిపోకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. దానిని కాపాడేందుకు కార్మికులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రతిరోజూ రాత్రి 9 గంటలకు హైదరాబాద్ బీహెచ్ఈఎల్ కు బస్సు సర్వీస్ నడుస్తుందని డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. అదే సమయంలో హైదరాబాదు నుండి ఒక బస్సు బయలుదేరి ఉదయం 5.30 గంటలకు గన్నవరం చేరుతుందన్నారు. ఈ సర్వీసుల వల్ల ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోన్-2 గిడుగు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి (ఏలూరు, కృష్ణా) ఎన్‌విఆర్ వరప్రసాద్, గన్నవరం ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎ.ఎలిజిబెత్ రాణి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, గన్నవరం సిఐ పి.కనకారావు, ఎస్సై శ్రీనివాస్, వైసిపి మండల అధ్యక్షులు పడమట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న వల్లభనేని వంశీ

మహిళలకు భరోసాగా వైఎస్‌ఆర్ ఆసరా : సింహాద్రి

ప్రజాశక్తి-ఘంటసాల

మహిళలకు భరోసాగా వైఎస్సార్ ఆసరా పథకం నిలుస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శనివారం ఘంటసాల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మూడో విడత వైయస్సార్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు సీఎం పదవి చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో దేశానికే గర్వకారణంగా సుపరిపాలన చేస్తున్న సీఎంగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచి ఉంటారన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబెట్టుకునేందుకు ఆసరా పథకం పూర్తి భరోసా ఇస్తుందని తెలిపారు. 823 గ్రూపులలోని 7908 మంది డ్వాక్రా మహిళలకు రూ. 6,92,15,520ల నమూనా చెక్కును ఎమ్మెల్యే డ్వాక్రా మహిళలకు అందజేశారు. వెలుగు ఏపిఎం బాపనయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ వేమూరి రజిని కుమారి, జడ్పిటిసి తుమ్మల మురళీకష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, మండల సచివాలయ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్రబాబు, మాడెం నాగరాజు, ఎంపీటీసీలు కొల్లూరి విజయ, కొప్పుల రాములమ్మ, కొలుసు ఝాన్సీ లక్ష్మి, సర్పంచులు దోనే రజిని, డి.విజయలక్ష్మి, ఎంపీటీవో కె.వి.సుబ్బారావు తహసిల్దార్ బి.రామానాయక్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పిఎసీఎస్ అధ్యక్షులు, వైసీపీ నేతలు కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల

నానాటికీ పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇతర ధరల నియంత్రణలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని మేడూరు గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం కాయమన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు చార్జీలు పెరిగాయన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు ఇవ్వకపోవటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గుళ్లపల్లి సురేష్, గుమ్మడి శోభనాద్రి, సుంకర స్వామి, తలకటూరు కొండలరావు, కొల్లూరు బాబ్జీ, జక్కా శ్రీనివాసరావు, ఆలీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వర్ల కుమార్‌రాజా

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జి బి ఆర్ ఫౌండేషన్, ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు గోపాలం శివన్నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ పి.నాగయ్య తెలిపారు. శనివారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ఆరోగ్య వేదిక, జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పెనుబోతు వెంకటేశ్వరరావు స్మారక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహణ కొనసాగింపు కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ వైద్యులు గోపాలం శివన్నారాయణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్, ఫిట్స్(మూర్ఛ) పక్షవాతం, వ్యాధులకు పరీక్షించి, రూ.200కే రెండు నెలలకు సరిపడా మందులు ఇస్తారని చెప్పారు. ఉదయం 6 నుండి 10 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మచిలీపట్నం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రముఖ వైద్యులు కుప్ప రామశాస్త్రి, పి.సురేష్, చంద్రారెడ్డి, డిఆర్‌కె ప్రసాద్, టి.పద్మావతి, రావి శ్రీనివాసరావు, ఆర్.శంకరానంద్‌లు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో మెడికల్ క్యాంపు నిర్వహణా కమిటీ సభ్యులు మాదల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పి.నాగయ్య

చరిత్రలో నిలిచేపోయే వ్యక్తి నడకుదుటి

రెండోవర్ధంతి సభలో కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బందరు చరిత్రలో కలికితురాయిగా మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు అనీ, చరిత్ర ఉన్నంత కాలం బందరు ప్రజలు ఆయన్ని మరచిపోబోరని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మాజీ మంత్రి నడకుదుటి నరసింహారావు రెండో వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నడకుదిటి నరసింహారావు లేని లోటు తమ కుటుంబానికీ, టిడిపికీ తీరని లోటన్నారు. మచిలీపట్నం ఒక గొప్ప నాయకుడిని, మంచి మనసున్న వ్యక్తిని కోల్పోయిందన్నారు. బందరు అభివద్ధి కోసం ఎంతో తపన పడేవారన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ ఎం.పి. కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగివుండాలనే ఆలోచన కలిగిన వ్యక్తి నరసింహా రావు అని గుర్తుచేశారు. టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి చెన్నుపాటి గాంధీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

'పది'లో ఉత్తమ మార్కులు సాధించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గన్నవరం

ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో అన్ని పాఠశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని ఎస్ఎఫ్ఐ గన్నవరం నియోజవర్గ కార్యదర్శి చిల్లర రాజేష్ కోరారు. ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి సమూనా పరీక్షలు గన్నవరం మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు శనివారం ఆయా పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గన్నవరం నియోజకవర్గం కార్యదర్శి చిల్లర రాజేష్, గన్నవరం మండల అధ్యక్షులు వర్మ, పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గమ్మను శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్అండ్‌డి మరియు చైర్మన్ డిఆర్‌డిఓ డా. జి. సతీష్ రెడ్డి, అలాగే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, హైకోర్టు న్యాయమూర్తి వి. సుజాత కుటుంబ సభ్యులతో దుర్గమ్మను దర్శించు కోవటానికి శనివారం ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఇఓ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు పాల్గొని అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వారికి వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి, ప్రసాదం అంజేశారు.

దుర్గామల్లేశ్వరస్వామి వార్ల ఊరేగింపు : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవాలయం ఆధ్వర్యంలో చైత్రమాస బ్రహ్మోత్సవములలో భాగంగా శనివారం మొదటి రోజున సాయంత్రం మంగళ వాయిద్య ముల నడుమ వెండి పల్లకీపై శ్రీ గంగా దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డ్ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్టుబోర్డ్ సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కష్ణ, కేసరి నాగమణి, వైదిక సిబ్బంది, అర్చక సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండపల్లి పిహెచ్‌సికి జాతీయస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పాటిస్తున్న అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలకు జాతీయస్థాయి(ఎన్‌క్యూఏఎస్) గుర్తింపు లభించిందని ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పద్మావతి తెలిపారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. తమ ఆరోగ్య కేంద్రానికి అత్యుత్తమ స్కోర్ 93.89 శాతం లభించిందని అన్నారు. ఇది జిల్లాలోనే కాక రాష్ట్రస్థాయిలో కూడ ఇది అత్యుత్తమ స్కోర్ అని వైద్యాధికారి తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా రోగులకు గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు అత్యుత్తమ వైద్యసేవలు అందజేస్తామని తెలియజేశారు.

ఎన్ఎస్‌పి కాల్వ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరం గ్రామ సమీపంలోని శనగపాడు 2 ఎన్ఎస్పి కాలువలో పుడికతీత పనులను శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 0 నుండి 4కిమీ వరకు ఈ పూడికతీత తీస్తారని, రెండు, మూడు రోజుల్లో ఈ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జడ్పిటిసి పూట్ల నాగమణి, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మాజీ డిసి ఉపాధ్యక్షులు గుంటుపల్లి వాసుపాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యాలయం శనివారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు వేలకు వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ విద్యాసంస్థలు చదవాల్సిన పరిస్థితి నెలకొన్నది అన్నారు. ఈ ప్రాంతాల్లో ఉన్న ఎయిడెడ్ కళాశాలను ప్రైవేటు కళాశాలగా మార్చిన పరిస్థితి ఉందని, దీనితో విద్యార్థులు అనేక మార్లు ఆందోళన చేసినప్పటికీ కళాశాల యాజమాన్యం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులు రోడ్డు మీద పడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు సామినేని. ఉదయభాను పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందించే కోసం ప్రభుత్వ కళాశాలలును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న జగనన్న విద్యాదివేన, వసతి దీవన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు ఎం.రాజు, మండల కార్యదర్శి ఎస్.ప్రణయతేజ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

కంచికచర్లలో...

విజయవాడలో...

ప్రజాశక్తి-కంచికచర్ల : శ్రీరామనవమి వేడుకల సందర్భంగా కంచికచర్ల వసంత కాలనీ లో శ్రీ సీతారాముల సేవ సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలువపందిరి లో సీతారాముల కళ్యాణం మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. రెండవ రోజు శుక్రవారం రాత్రి సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష మల్లెపూల తో ఉయలసేవ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ చాలీసా నిర్వహిం చారు. ఈ సందర్భంగా . ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజా రమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రంధి ఆదిత్య ఉప్పు స్వామి దాసరి పుణ్యవతి,దాసరి రాజా గ్రంధి ప్రసాద్ జోన్నల శ్రీనివాసరావు తోట ఓంకార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ : సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవ పండుగలో భాగంగా మూడవ రోజున విజయవాడ ఎన్టీఆర్ కాలనీలోని శ్రీ రామాలయం గుడి కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రెటరీ కె. నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి ఆశీర్వాదాలు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీ ఆలయ కమిటీ మరియు కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ సుంకర రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా లాగే ఈ సంవత్సరం కూడా వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. శ్రీరామాలయం గుడి కమిటీ గౌరవ అధ్యక్షులు చనుమోలు సురేష్ ,నరేంద్రబాబు కమిటీ సభ్యులు యం. వెంకటేశ్వరరావు, రవీంద్ర ,చంటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ పరిశీలిన

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరంలో ఏర్పాటు చేయనున్న అధునాతనమైన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ (ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం)ను శనివారం పరిశీలించారు. విజయవాడ నగరంలోని ఏలూరు రోడ్ లోని పి.సి.ఆర్.జంక్షన్, స్వర్ణ ప్యాలేస్ జంక్షన్, అప్సరా జంక్షన్, విజయటాకీస్ జంక్షన్, చుట్టు గుంట సెంటర్ , ఇతర ముఖ్యమైన జంక్షన్లలో ఏర్పాటు చేయు ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలించిన పోలీసు కమిషనర్ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం ఈ అత్యాధునిక ట్రాఫిక్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఏర్పాటు చేసిన సిగ్నల్ పాయింట్స్ దగ్గర ప్రదేశాలలో ఉన్న ట్రాఫిక్ ఆధారంగా చేసుకుని ఆటోమేటిక్ గా సిగ్నల్ చేంజ్ అవుతూ త్వరితగతిన ట్రాఫిక్ క్లియర్ చేసే విధంగా వుంటుందన్నారు. ఆయా పాయింట్లలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా నగరంలో ఏయే ప్రాంతాలలో ట్రాఫిక్ ఏవిధంగా వుంది అన్న విషయాన్నీ కూడా తెలుపుతుందని అన్నారు. అంతేకాకుండా కంట్రోల్ రూమ్ ద్వారా ట్రాఫిక్ సిగ్నల్స్ పాయింట్స్ ను పరిశీలిస్తూ ట్రాఫిక్ క్లియర్ చేయడం జరుగుతుందన్నారు.ట్రిపుల్ రైడింగ్, రెడ్ లైట్ జంపింగ్, వన్ వే, నో హెల్మెట్ డ్రైవింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడుపుతూ సాధరణ వాహనదారులు ఇబ్బంది కలిగించే వారికి చలానాలను విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి. కె.శ్రీనివాసరావు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు , కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'కి పయనం

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు, రైతులు, కౌలు రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ ఐదో తేదీన "చలో ఢిల్లీ" కార్యక్రమం చేపట్టారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, కౌలు రైతు సంఘాలు నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీకి కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు, కర్షకులు తరలివెళుతున్నారు. కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు, కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్, స్కీమ్ వర్కర్లు, డైలీ వేజ్, కంటింజెంట్ ఉద్యోగులు, కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రైతులకు సంబంధించి సి 2 ప్లస్ 50 శాతంతో పంటలన్నింటికీ కనీస మద్దతు ధర, పంటల సేకరణకు గ్యారెంటీ చేస్తూ చట్టం చేయాలని, పేద, మధ్య తరగతి రైతులు, వ్యవసాయ కార్మికుల రుణాల రద్దు చేయాలని, వీరందరికీ 60 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలని, కౌలు రైతులను గుర్తించి కార్డులు, రుణాలు ఇవ్వాలని, ప్రధానమంత్రి సమ్మాన్ యోజన పథకాన్ని వర్తింప జేయాలని కోరుతున్నారు. గ్రామీణ ఉపాధికి రక్షణ కల్పించాలని, కనీస కూలి రోజుకు రూ.600లకు పెంచి ఉపాధి హామీ పనులను ఏడాదిలో 200 రోజులకు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థలు, సర్వీసుల ప్రయివేటీకరణను నిలిపివేయాలని, ఆహార, నిత్యావసర పదార్థాలపై జిఎస్‌టిని ఉపసంహరించాలని, పెట్రోల్, వంటగ్యాస్‌లపై ఎక్సైజ్ పన్ను తగ్గించాలని తదితర 12 డిమాండ్ల సాధన కోసం ఆయా సంఘాలు 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. దీనిని విజయవంతం చేసేందుకు కృష్ణాజిల్లా నుంచి మార్చి 30న 184 మంది ఢిల్లీ బయలుదేరి వెళ్లగా, ఏప్రిల్ ఒకటో తేదీ సాయంత్రం మరో 50 మందికిపైగా రైలులో ఢిల్లీకి బయలుదేరారు. మరో రెండు రోజుల వరకు దఫదఫాలుగా కార్మికులు, కర్షకులు రైళ్లలో ఢిల్లీకి తరలి వెళ్లనున్నారు. ముందుగా ఈ కార్యక్రమంపై ఆయా సంఘాలు ఉధృత ప్రచారం నిర్వహించారు. మచిలీపట్నం లోని జ్యోతిభాపూలే విజ్ఞాన కేంద్రంలో ఆయా సంఘాలు సంయుక్తంగా సమావేశమై జిల్లాలోని 25 మండలాల్లో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పెద్దఎత్తున ప్రచారం నిర్వహించాయి. 400పైగా గ్రామాలు, నివస ప్రాంతాల్లో లక్ష కరపత్రాలను పంపిణీ చేశాయి. మచిలీపట్నం కార్పొరేషన్‌లోని కార్మికుల అడ్డాలు, పని ప్రదేశాలు, మండల కేంద్రాల్లోని కూడలి ప్రాంతాల్లో 300కుపైగా గ్రూప్ సమావేశాలు నిర్వహించాయి. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా నుండీ పెద్ద సంఖ్యలో పయనమై వెళ్లారు. ఐదున జరిగే మార్చ్‌టు పార్లమెంట్, బహిరంగ సభల్లో పాల్గొనేందుకు విడతల వారీగా ఢిల్లీ చేరుకుంటున్నారు. ఫిబ్రవరిలో విజయవాడలో ఆయా సంఘాల నేతలు సమావేశం నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించి క్రమంగా ఉధృతం చేసి ప్రజలను సమాయాత్తం చేశారు. సదస్సులు, విస్తృత సమావేశాలు నిర్వహించారు. విజయవాడతోపాటు 150కిపైగా గ్రామాల్లో ప్రజలందరికీ 1.07 లక్షల కరపత్రాలను పంపిణీ చేసి 'చలో డిల్లీ' కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. వేలాది పోస్టర్లు వేశారు. లక్ష ఇళ్లకు వెళ్లి ఆయా తరగుతుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ విధానాలపై సర్వే చేశారు. గ్రూపు సమావేశాలు, బైక్ ర్యాలీలు, పాదయాత్రలు తదితర రూపాల్లో మండల, పట్టణ కేంద్రాల్లో ప్రచారం చేశారు. 'డిల్లీ' కార్యక్రమానికి మద్దతుగా బిఎస్ఎన్ఎల్, బ్యాంక్, ఎల్ఐసి, పోస్టల్ తదితర ప్రభుత్వ రంగాల్లోని మధ్యతరగతి ఉద్యోగుల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఇలా వివిధ రూపాల్లో 'చలో ఢిల్లీ' కార్యక్రమంపై నిర్వహించిన విస్తృత ప్రచారంతో వేలాది మంది ఢిల్లీకి పయనమై వెళ్లారు.

-డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్, వి.హెచ్.రాజు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.